క్లుప్తంగా

నేటినుంచి నీలమణిదుర్గ అమ్మవారి మహోత్సవాలు

పాతపట్నం: ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి 49వ వార్షిక నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలకు ఆంధ్రా, ఒడిశా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఈ ఏడాది అమ్మవారి మహోత్సవాలు భారీగా నిర్వహించేందుకు ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈఓ టి.వాసుదేవ రావులు చర్యలు తీసుకుంటున్నారు. తొమ్మిది రోజుల పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఓటు హక్కుపై అవగాహన



ఓటుహక్కుపై చైతన్యం కల్పిస్తున్న వెలుగు ఏపీఎం కమలకుమారి పాండ్యన్

సరుబుజ్జిలి: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిజాయితీగా వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం కలమకుమారి పాండ్యన్ తెలిపారు. నందికొండ, సరుబుజ్జిలి గ్రామాల్లో ఉపాధి హామీ వేతనదారులకు ఓటుహక్కు వినియోగం- విలువ అన్న అంశంపై గురువారం అవగాహన కల్పించారు. ఎన్నికల్లో వేసే ప్రతీ ఓటు ప్రజల బాగోగులను నిర్ధారిస్తాయని గుర్తు చేశారు. వెలుగు సీసీ రాజ్యలక్ష్మి, వీఓఎలు వరలలక్ష్మి, హేమలత పాల్గొన్నారు.


ఓటే వజ్రాయుధం

హిరమండలం: ప్రజాస్వామ్యలో ఓటే వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం వి.శ్రీరామచంద్రమూర్తి కోరారు. స్వీప్ ఆధ్వర్యంలో ఓటు చైతన్య కార్యక్రమాన్ని గురువారం హిరమండలం మేజర్ పంచాయతీలో ఉపాధి వేతనదారులతో నిర్వహించారు. మానవహారం, ర్యాలీలు చేపట్టారు. వెలుగు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీదే అధికారం

- అన్ని నియోజకవర్గాల్లోనూ విజయకేతనం ఎగురవేస్తున్నాం
- ఆమదాలవలసలో శతశాతం గెలుపు నాదే..
- 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూలో స్పీకర్, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం





ప్రశ్న: ఆమదాలవలస నియోజకవర్గం సంక్షేమాభివృద్ధిపై మీ స్పందన ఏంటి?

జవాబు: ఆమదాలవలస నియోజకవర్గాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశాను. అన్ని మండలాలు, మున్సిపాలిటీలోని విద్యా సంస్థలు, ఆస్పత్రులతోపాటు అటు బలస లరేవు వంతెన నిర్మాణానికి, నియోజవర్గంలో ప్రతీ గ్రామంలో రహదారుల ఏర్పాటుకు కృషి చేశాను. రూ.350 కోట్లకు పైగా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించి పనులు చేట్టాను. ఇంకా కొన్ని పనులు కొనసాగుతున్నాయి. దీంతోపాటు కోట్ల రూపాయల్లో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని, తమ్మినేని సీతారాంను ప్రజలు ఎప్పటికీ గుర్తించుకుంటారు. చిరస్థాయిగా గుర్తుండే విధంగా అభివృద్ధి చేశాను.

ప్రశ్న: కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్‌పై మీ అభిప్రాయం..

జవాబు: అసలు అది మ్యానిఫెస్టోనే కాదు.. అలాంటి బూటకపు సూపర్ సిక్స్‌లు, సూపర్ టెన్‌లు ప్రజలు నమ్మరు. చంద్రబాబుది మోసపూరిత మేనిఫెస్టో అని అందరికీ తెలుసు. నోటికొచ్చిందల్లా చేస్తానని చెబితే ప్రజలు నమ్మాలి కదా.. ఇలాంటి మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరు.

ప్రశ్న: వైఎస్సార్‌సీపీ హామీపై మీ స్పందన?

జవాబు: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశాం. ప్రజలకు మేలు చూపించి మళ్లీ ఓటు వేయమని అడిగేందుకు ప్రస్తుతం వెళ్తున్నాం. సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట తప్పని, మడం తిప్పని మానవతావాది. అమలుకాని హామీలు ఇవ్వలేదు. నిజాయితీగా హామీలు ఇచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రశ్న: నియోజకవర్గ అభివృద్ధిపై మీ అభిప్రాయం..

జవాబు: ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రజల కోరిక మేరకు ప్రతీ గ్రామానికి ఇంటింటికీ తాగునీటి కుళాయిలు వేయించాం. గ్రామాల్లో అందుబాటులోకి వైద్యసేవలు, సచివాలయాలు, నాడు - నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, విద్యా వ్యవస్థ పటిష్టం చేసేందుకు పలు విద్యా సంస్థలు ఏర్పాటు చేశాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో సంక్షేమ పథకాల్లో ఎటువంటి అవినీతి లేకుండా డైరెక్టుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు చేరవేశాం. ఇది ప్రజలందరూ గమనించారు.

ప్రశ్న: భవిష్యత్ లక్ష్యాలు?

జవాబు: పేద, బడుగు, బలహీనవర్గాలు, కుల, మత, పార్టీ, వర్గం లేకుండా సంక్షేమ పథకాలు అందించే దిశగా ముందుకు సాగుతున్నాం. నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేందుకు కృషిచేస్తాను. ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్న పలు, అభివృద్ధి పనులు కొనసాగిస్తాను.

ప్రతీ గడపకు వెళ్లి ప్రజల కష్టాలు తెలుసుకుని వారికి సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తాను. నేను స్పీకర్‌గా గత ఐదేళ్లు ఉన్నప్పటికీ ప్రతీ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఇంటింటికీ వెళ్లాను. నియోజకవర్గంలో అందరివాడిని అయ్యాను.

ప్రశ్న: మీ విజయావకాశాలు ఎలా ఉన్నాయి?

జవాబు: శత శాతం నేనే గెలుస్తాను. అత్యధిక మెజార్టీ కోసం ప్రచారంలో దూసుకుపోతున్నాను. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నాను. అందిరి సమస్యలు తీర్చాను. గతంలో గెలిచిన ప్రజాప్రతినిధులు గ్రామాల్లో కనిపించే వారు కాదు. నేనే అలా కాకుండా పార్టీ అధిష్టానం ఆదేశాలతో ప్రతీ ఇంటికి తిరిగి ప్రజల్లోనే ఉన్నాను. ప్రస్తుతం నియోజకవర్గ ప్రజలు తమ్మినేని కావాలని కోరుకుంటున్నారు. నిశ్వార్థమైన రాజకీయం చేసే వ్యక్తి నేనని ప్రజలకు తెలుసు. అందుకే నన్ను మళ్లీ గెలిపిస్తున్నారు. వారి నమ్మకానికి అనుగుణంగా నడుచుకుంటూ ముందుకు సాగుతాను. ఆమదాలవలసలో ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండాయే.

ఆమదాలవలసకు.. అభివృద్ధి వరమాల

పుర'పాలన'కు మెచ్చి 'బి' గ్రేడ్ వరమాల వచ్చి వాలింది. మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్యానికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రక్షగా నిలిచింది. ఇంటింటా కుళాయి నీటి ధారకు నిధుల ధార కురిసింది. ఐదేళ్ల పాలనలో ఆమదాలవలస మున్సిపాలిటీ ఎన్నో వరాలు అందుకుంది. రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులిచ్చి ప్రోత్సహించింది.

- ఆమదాలవలస

- సి-గ్రేడ్ నుంచి బి-గేడ్‌కు అప్‌డేషన్
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పన
- విద్య, వైద్యానికి పెద్దపీట



మోనింగివారి వీధిలో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం



ఆమదాలవలస మున్సిపాలిటీ బొడ్డేపల్లి పేటలో నిర్మించిన సీసీ రోడ్డు, రహదారి నిర్మాణం



పార్వతీశ్వరుని పేటలో గల రక్షిత మంచినీటి పథకం



ఆమదాలవలస: మున్సిపాలిటీలో ప్రభుత్వ నిధులు రూ.1.95 కోట్లతో మెట్టక్కివలస, మోనింగివారి వీధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించారు. 23 వార్డుల్లోని ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందిస్తున్నారు. శివారు ప్రాంతాలైన తిమ్మాపురం, జగ్గుశాస్త్రులపేట, చొట్టవానిపేట, డూసవానిపేట, గేదెలవానిపేట, చింతాడ, పంతులపేట, లక్ష్మిడిపేట, వెంకయ్యపేట, సొట్టవానిపేట, గేదెలవానిపేట తదితర ప్రాంతాల్లో 15 రక్షిత మంచినీటి పథకాల ద్వారా నిత్యం తాగునీరు అందిస్తున్నారు. పలు గ్రామాలకు నిత్యం మూడు ట్యాంకర్లతో తాగునీరు అందిస్తున్నారు. ఏటా వేసవి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నారు. పైప్‌లైన్లు పటిష్టం చేసేందుకు వైఎస్సార్ సీపీ సర్కారులో ప్రభుత్వ నిధులు రూ. 61.38 కోట్ల వ్యయంతో పూర్తిస్థాయిలో 23 వార్డులకు తాగునీరు అందించే విధంగా ప్రాజెక్టు పనులు నిర్వహిస్తున్నారు. ప్రతి వార్డులోనూ రహదారులు, కాలువలు నిర్మించారు. ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టారు.

ప్రచార హోరు.. ఫ్యాన్ జోరు



కొత్తూరు: కొత్తూరులో ఫ్యాన్ గుర్తును చూపిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పొందూరు- లోలుగులో రోడ్ షో నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస: తిమ్మాపురంలో ప్రచారం చేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్



హిరమండలం: ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: దొంకలబడవంజలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు రాము, శ్రీను తదితరులు



ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. గురువారం చేపట్టిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పలుచోట్ల బైక్ ర్యాలీలు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్



పొందూరు: లోలుగులో ప్రచారం చేస్తున్న ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం



కొత్తూరు: కొత్తూరులో ఎన్నికల ప్రచారానికి హాజరైన పార్టీ శ్రేణులు



పాతపట్నం: తుంబెసుపేటలో ప్రచారం చేస్తున్న వైస్ సర్పంచ్ మమత



బూర్జ: వైకుంఠపురంలో ఉపాధి వేతనదారులుతో మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్, వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: ఎస్ఎస్ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ అభిమాని



ఆమదాలవలస రూరల్: చింతలపేటలో ఉపాధి వేతనదారులతో మాట్లాతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: గేటు ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం



కొత్తూరు: కొత్తూరులో నిర్వహించిన బైక్ ర్యాలీ



ఆమదాలవలస రూరల్: రామచంద్రాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కోట గోవిందరావు



ఆమదాలవలస: మెట్టక్కివలసలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు



కొత్తూరు: గూనభద్రలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అంపిలి బుచ్చిబాబు

ఎన్నికల కోడ్ వర్తించదా?



బస్టాప్‌పై టీడీపీ నాయకుల పేర్లును మూతవేయని అధికారులు

ఆమదాలవలస: మున్సిపాలిటీ శివారు ప్రాంతం, మండలంలో గాజులకొల్లివలస వెళ్లే జంక్షన్ వద్ద బస్టాప్‌పై టీడీపీ నాయకులు రామ్మోహన్ నాయుడు, కూన రవికుమార్ పేర్లు పూర్తిగా బహిరంగంగా దర్శనమిస్తున్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులంతా ఈ ప్రచార బోర్డులకు ఎన్నికల కోడ్ వర్తించదా అంటూ చర్చించుకుంటున్నారు. దీనిపై ఆమదాలవలస ఎన్నికల నిర్వాహణ అధికారులు మౌనంగా ఉంటూ జాప్యం వహించడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన



పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ త్రివిక్రమరావు

కొత్తూరు: మండలంలోని కడుము పోలింగ్ స్టేషన్ (196) ను ఎంపీడీఓ త్రివిక్రమరావు గురువారం పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్యాన్‌లు, ర్యాంపు, తాగు నీరు ఏర్పాటుతోపాటు విద్యుత్ సౌకర్యం ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వీఆర్వో రాజగోపాలరావు ఉన్నారు.